క. నావుడు శంకరుఁ డిట్లను, నీ వటువలెఁ గొన్నినాళ్లు నిలిచినపిదపన్
దేవత లెన్నఁగ నిన్నున్, దేవికిఁ బెండ్లియాడి తెచ్చెద మరలన్. 32

వ. అని పరమేశ్వరుం డానతిచ్చిన నట్లనె గంగాధివాని దాసకులకన్యాస్వరూపంబు ధరియించి భూలోకంబునకు వచ్చి పారావారతీరంబున మహేశ్వరుం గురించి తపం బాచరింపుచుండె నంత. 33

సీ. శంఖుదేవుం డనుజాలరిగేస్తుండు దనబంధువుల దానుఁ దవిలి యొక్క-
నాఁడు దా నేలూరినగరంబునందుండి జలధికి వేఁటాడఁ జని యొకయెడఁ
దపము సేయుచు నున్నతరళాయతేక్షణఁ జిన్నికన్నియఁ జూచి చేరఁబోయి
తల్లి నీ వెవ్వరిదానవు కుల మెద్ది తెలిదండ్రు లెవ్వారు కులము పేరు
గీ. నద్దితప మేలచేసెద విచట నిట్లు, సరసిజానన నాకు నీచందమెల్లఁ
దెలియఁజెప్పు మటన్న నక్కలికిమిన్న, యింపు దళుకొత్త నతనికి నిట్టు లనియె.

గీ. తండ్రి విను మేను గంగను దక్షవారుఁడు
నన్ను నొకకారణమున డెందంబులోన
నలిగి జాలారికన్నియ నై జనించు
మని శపించిన వచ్చి యి ట్లైతి జమ్ము. 35

గీ. తల్లి ధన్యుడన్ను విను పుత్రికఁ దండ్రి నైన, నీవె కా నింక నన్యుల నే నెఱుంగ
నెవ్విధంబున సాఁకెదో హితముతోడ, ననినమద మంది యతఁ డిట్టు లనుచు బలికె.

గీ. అమ్మ నీ వేమిగోరిన నట్ల సేతుఁ, గలవు మాయింట సకలభాగ్యంబు లిపుడు
రమ్ము నాతోడ మాధివనమ్మునకును, జీవనప్రాయముగఁ జూతుఁ దెలియ నిన్ను. 37

క. రావమ్మ భువనపావని, రావే నాముద్దుబిడ్డ రావె లతాంగీ
రావే శుభఫలదాయిని, రావే జగదంబ యిపుడె రా నాతోడన్. 38

వ. అని యప్పుత్రికుండు గావునఁ బెన్నిధానంబు గన్నపేదచందంబున దైవంబు నా కిప్పు డిబ్బాలారత్నంబు నొసంగె నని పొంగి దానిం దోడ్కొని నిజగృహంబున కరిగి తనభార్య యగుచక్రమదేవి కప్పుడ నొసంగిన నవ్వధూరత్నంబు. 39

ఆ. పెరుఁగుఁ బాలు జున్నుఁ బెల్లంబు నెయ్యి కొబ్బరి యనంటిపండ్లు పనసపండ్లు
పిండివంట లిక్షుఖండంబు లోరెంబు, ప్రీతి యొసఁగ నొసఁగి పెనుచుచుండె. 40

వ. అట్లు పెనుచుచున్నయెడ. 41

ఉ. అంగదముద్రికావలయహారలలాటిక లెమ్మె నెమ్మెయి
న్రంగులు గుల్కఁ గ్రొందగటునాడెపుఁ బావడసొంపు నింప మే

సీ. గజనిమ్మపండులఁ గజిబిజి యొనరించి మాలూరఫలములఁ గెలిసేసి
తమ్మిమొగ్గల చోకాటమ్మెల్ల సహలించి క్రొన్ననబంతులఁ జిన్నఁబుచ్చి
కరికుంభములఁ దిరస్కారంబు గావించి యుపరంజిగింజుల నపహసించి
పొన్నకాయలసొంపు సన్నగిల్లఁగఁ జేసి జక్కవకవ నెకసక్కె మాడి
గీ. మేలిరతనంపుబలుబొంగరాలఁ దెగడి, కనకధాత్రీధరేంద్రశృంగములఁ గేరి
లీల నలరారు నార మే లీలతాంగి, కులుకునిబ్బరపువలిగబ్బిగుబ్బదోయి. 106
గీ. బాలికామణి వెన్నెలఁ బారఁ దేసి, చేరియలమిన్న కన్నులు చేరఁ దేసి
కలికివలిగబ్బిగుబ్బలు గాలఁ దేసి, చేసి నను మేలమాయుంబు నీసె నడుఁడు. 107
చ. నిలుకడఁగన్నకార్త్యంగునిద్దపుఁబల్కులు నేర్చుకొన్న క్రొం
దళుకుపసిండిబొమ్మ నెఱతావులు గాంచినమానికంబు చే
ష్టలుగలకుజ్జుమావి దిగఁజాఱిననిర్మలచంద్రరేఖ యీ
యలికులవేణిసోయగ మయారె యొయారుల నెంచుఁ జెందునే. 108
ఉ. అద్దిర నాదు దీని నెవ రబ్బినగొబ్బునగుబ్బదోయిఁ జే
కొద్దిగఁ బట్టి కౌఁగిటను గూర్చి నిగారపుమోవిసారెకు
మ్ముద్దులుగొంచు మన్మథవినోదముల న్విహరింతుఁ గానిచో
నెద్దియు నామనంబున కొకింతకుఁ గోర్కె దీర్ప నేర్చునే. 109
క. అని పలుకుచు మెల్లన యా, వనితామణిఁ జేర నరిగి వలపులు నిగుడన్
మనసిజమదసంభ్రాంతుఁడై, తనియెన్ మృదువదనరచన లలరారంగన్. 110
క. ఎవ్వతెవు నీవు దవ్వుల, బువ్వులఁ గోయంగవచ్చి పొలుపారెదు రే
జవ్వనపు మేను గందఁగ, నివ్వనవీథిం జరింప నేమిటికి బలా. 111
క. కాముని బూజ యొనర్పనొ, హైమవతీకముకునకు సమర్పణ యిడనో
గోముగఁ బాన్పలరింపనొ, యేమిటికిఁ బూలు గోసె దిభరాడ్గమనా. 112
క. కొమ్మలను గూడి క్రొవ్విరి, కొమ్మలపై నిమ్మమీఱఁ గూరిమిమురునా
అమ్ముల నెమ్మదిఁ ద్రిమ్మరు, తుమ్మెదలఁ గలంచె దిట్లు దోసము గాదే. 113
క. చెంగల్వలువలెనో గొజ్జెంగులు గావలెనో మంచిచేమంతులు సం
పెంగలువలెనో తెచ్చెద, శృంగారవతీలలామ చెప్పుము నాకున్. 114
క. కొమ్మా కొమ్మా యిదె విరి, కొమ్మ కరమ్మలని సోఁకి కోసితి నీకై
రమ్మా పూఁబొదరిండ్లకు, నిమ్మారఁగ మఱియుఁ గోసి యిచ్చెద నచటన్. 115
క. జిలిబిలి చెమ్మట మోమున, నలుముకొనం బొదలవింట నలసెద వేలా
వెలిపూసురటి న్విసరెద, నిలువుమ యొక్కింతసేపు నీరజవదనా. 116
క. నను లాలింపవె గాని, మ్మనమునఁ దలఁపంగఁ జనదు మానిని వేడ్కన్

